# వ్యాధి నిరోధక శక్తి బలహీనంగా ఉన్నవాళ్లందరి కోసం COVID-19 వ్యాక్సిన్ రెఫరెన్స్ గైడ్

Vaccinate WA

వ్యాధి నిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారు ముఖ్యంగా COVID-19తో సహా అన్ని రకాల ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. *ఒకవేళ మీకు దిగువ పేర్కొన్న వైద్య పరిస్థితుల్లో ఏవైనా ఉంటే, ఒక మాదిరి నుంచి తీవ్రమైన స్థాయిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నట్లు పరిగణించబడతారు, మీరు COVID-19 వ్యాక్సిన్ అదనపు డోసు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది.* **ఇక్కడ పేర్కొన్న వ్యక్తులు ఈ కోవలోకే వస్తారు:**

- రక్తం కణితుల లేదా క్యాన్సర్‌లకు చురుకైన క్యాన్సర్ చికిత్సను మీరు పొందుతున్నారు
- అవయవ మార్పిడి చేయించుకున్నారు మరియు రోగనిరోధక వ్యవస్థని అణిచివేయడానికి ఔషధాలు తీసుకుంటున్నారు
- గడిచిన 2 సంవత్సరాల్లో మూలకణాల ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకున్నారు లేదా రోగనిరోధక వ్యవస్థని అణిచివేయడానికి ఔషధాలు తీసుకుంటున్నారు
- ఒక మాదిరి లేదా తీవ్రమైన ప్రాథమిక రోగనిరోధక శక్తి లోపం (DiGeorge సిండ్రోమ్, Wiskott-Aldrich సిండ్రోమ్ వంటివి) ఉంది
- బాగా ముదిరిన లేదా చికిత్స తీసుకోని HIV ఇన్ఫెక్షన్ ఉంది
- రోగనిరోధక శక్తి ప్రతిస్పందనను అణిచివేయగల అధిక మోతాదు కార్టికోస్టెరాయిడ్‌లతో లేదా ఇతర ఔషధాలతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు

రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉండే అన్ని పరిస్థితులు ఈ జాబితాలో లేవు. అదనపు డోసుల వల్ల మీకు ప్రయోజనం ఉందో లేదో తెలుసుకోవడానికి దయచేసి మీ వైద్య ప్రొవైడర్‌తో మాట్లాడండి. మీలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటే, COVID-19 నుండి రక్షణ పొందడానికి మీరు ఎన్ని డోసులు తీసుకోవడానికి అర్హులో తెలుసుకోవడానికి క్రింది చార్టు చూడండి:

| మీరు తీసుకుని ఉంటే... | వయస్సు గ్రూపు | ప్రైమరీ సిరీస్ | నేను అదనపు మోనోవాలెంట్ డోసు తీసుకోవాలా? | నేను బూస్టర్ తీసుకోవచ్చా? |
|---|---|---|---|---|
| **Moderna** | 6 నెలల నుండి 4 ఏళ్ల వయసువాళ్లు | 28 రోజుల విరామంతో 2 డోసులు తీసుకున్నారు | అవును, మీ 2వ డోసు వేయించుకున్న 28 రోజుల తర్వాత మీరు ఒక అదనపు డోసు వేయించుకోవాలి. | అవును, 6 నెలల నుండి 4 ఏళ్ల వయసు కలిగిన పిల్లలు తప్పనిసరిగా వారి ప్రైమరీ సిరీస్‌లో తీసుకున్న అదే బ్రాండ్‌కు చెందిన కొత్త బైవాలెంట్ డోసు తీసుకోవాలి. |
| | 5 ఏళ్ల వయసు | 28 రోజుల విరామంతో 2 డోసులు తీసుకున్నారు | అవును, మీ 2వ డోసు వేయించుకున్న 28 రోజుల తర్వాత మీరు ఒక అదనపు డోసు వేయించుకోవాలి. | అవును, 5 ఏళ్లు ఆపైబడిన వాళ్లు తప్పనిసరిగా Pfizer లేదా Modernaకు చెందిన కొత్త బైవాలెంట్ బూస్టర్ డోసు తీసుకోవాలి. |
| | 6+ ఏళ్ల వయసు | 28 రోజుల విరామంతో 2 డోసులు తీసుకున్నారు | అవును, మీ 2వ డోసు వేయించుకున్న 28 రోజుల తర్వాత మీరు ఒక అదనపు డోసు వేయించుకోవాలి. | అవును, 6 ఏళ్లు ఆపైబడినవాళ్లు అప్-టూ-డేట్‌గా ఉండడం కోసం మీ చివరి డోసు తీసుకున్న 2 నెలల తర్వాత, కొత్త బైవాలెంట్ Pfizer లేదా Moderna mRNA బూస్టర్ డోసు సిఫార్సు చేస్తున్నారు.<br>గతంలో బూస్టర్ వేయించుకోని 18 ఏళ్లు ఆపైబడినవాళ్లు కొత్త mRNA బూస్టర్ వేయించుకోవడం సాధ్యంకాకపోతే లేదా వేయించుకునే ఉద్దేశం లేకపోతే, వారి ప్రైమరీ సిరీస్ పూర్తయిన 6 నెలల తర్వాత Novavax బూస్టర్ కూడా వేయించుకోవచ్చు. |
| **Pfizer** | 6 నెలల నుండి 4 ఏళ్ల వయసు వరకు | **మూడు డోసులు:** 21 రోజుల విరామంతో మొదటి 2 డోసులు వేసుకోవాలి; 8 వారాల తర్వాత 3వ డోసు వేసుకోవాలి. | ప్రస్తుతం, అదనపు ప్రైమరీ డోసు అవసరం లేదు. | లేదు, ఇప్పటికే Pfizer ప్రైమరీ సిరీస్ పూర్తి చేసుకున్న 6 నెలల నుండి 4 ఏళ్ల వారికి బైవాలెంట్ డోసు ఇవ్వడానికి ప్రస్తుతం అనుమతి లేదు. |
| | 5 ఏళ్ల వయసు | 21 రోజుల విరామంతో 2 డోసులు | అవును, మీ 2 డోసు వేయించుకున్న 28 రోజుల తర్వాత మీరు ఒక అదనపు డోసు వేయించుకోవాలి. | అవును, Pfizer తీసుకున్న 5 ఏళ్ల పిల్లలు కొత్త Pfizer బైవాలెంట్ బూస్టర్ మాత్రమే తీసుకోవచ్చు. |
| | 6+ ఏళ్ల వయసు | 21 రోజుల విరామంతో 2 డోసులు | అవును, మీ 2 డోసు వేయించుకున్న 28 రోజుల తర్వాత మీరు ఒక అదనపు డోసు వేయించుకోవాలి. | అవును, 6 ఏళ్లు ఆపైబడినవాళ్లు అప్-టూ-డేట్‌గా ఉండడం కోసం చివరి డోసు తీసుకున్న 2 నెలల తర్వాత, కొత్త బైవాలెంట్ Pfizer లేదా Moderna mRNA బూస్టర్ డోసు సిఫార్సు చేస్తున్నారు.<br>గతంలో బూస్టర్ వేయించుకోని 18 ఏళ్లు ఆపైబడినవాళ్లు కొత్త mRNA బూస్టర్ వేయించుకోవడం సాధ్యంకాకపోతే లేదా వేయించుకునే ఉద్దేశం లేకపోతే, వారి ప్రైమరీ సిరీస్ పూర్తయిన 6 నెలల తర్వాత Novavax బూస్టర్ కూడా వేయించుకోవచ్చు. |
| **Johnson & Johnson** | 18+ ఏళ్ల వయసు | ఒక డోసు | అవును, మీరు J&J 1వ డోసు తీసుకున్న 28 రోజులు తర్వాత అదనపు డోసుగా mRNA వ్యాక్సిన్ వేయించుకోవాలి. | అవును, మీరు అప్-టూ-డేట్‌గా ఉండడం కోసం మీ చివరి డోసు తీసుకున్న 2 నెలల తర్వాత, కొత్త బైవాలెంట్ Pfizer లేదా Moderna mRNA బూస్టర్ డోసు సిఫార్సు చేస్తున్నారు.<br>గతంలో బూస్టర్ వేయించుకోని 18 ఏళ్లు ఆపైబడినవాళ్లు కొత్త mRNA బూస్టర్ వేయించుకోవడం సాధ్యంకాకపోతే లేదా వేయించుకునే ఉద్దేశం లేకపోతే, వారి ప్రైమరీ సిరీస్ పూర్తయిన 6 నెలల తర్వాత Novavax బూస్టర్ కూడా వేయించుకోవచ్చు. |
| **Novavax** | 12+ ఏళ్ల వయసు | 21 రోజుల విరామంతో 2 డోసులు తీసుకున్నారు | ప్రస్తుతం, అదనపు ప్రైమరీ డోసు అవసరం లేదు. | అవును, 12 ఏళ్లు ఆపైబడినవాళ్లు అప్-టూ-డేట్‌గా ఉండడం కోసం చివరి డోసు తీసుకున్న 2 నెలల తర్వాత, కొత్త బైవాలెంట్ Pfizer లేదా Moderna mRNA బూస్టర్ డోసు సిఫార్సు చేస్తున్నారు.<br>గతంలో బూస్టర్ వేయించుకోని 18 ఏళ్లు ఆపైబడినవాళ్లు కొత్త mRNA బూస్టర్ వేయించుకోవడం సాధ్యంకాకపోతే లేదా వేయించుకునే ఉద్దేశం లేకపోతే, వారి ప్రైమరీ సిరీస్ పూర్తయిన 6 నెలల తర్వాత Novavax బూస్టర్ కూడా వేయించుకోవచ్చు. |

# తరచుగా అడిగే ప్రశ్నలు

### అదనపు వ్యాక్సిన్ డోసు మరియు బూస్టర్ వ్యాక్సిన్ డోసు మధ్య తేడా ఏమిటి?

ప్రైమరీ వ్యాక్సిన్ సిరీస్ పూర్తి చేసుకున్నప్పటికీ తగినంత బలమైన రోగనిరోధక ప్రతిస్పందన లేని కొందరు రోగుల కోసం అదనపు డోసు (పైన ఇచ్చిన పట్టిక చూడండి) సిఫారసు చేస్తున్నారు.

ప్రైమరీ వ్యాక్సిన్ సిరీస్ ప్రభావం కొంతకాలానికి క్షీణించిపోయినప్పుడు, రక్షణ మరియు/లేదా రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం లేదా పునరుద్ధరించడం కోసం బూస్టర్ డోసు ఇస్తారు.

### బయటకు కనిపించని ఏ వైద్య పరిస్థితుల కారణంగా COVID-19 వల్ల మీరు తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంది?

క్రింద జాబితాలో ఉన్న వైద్య పరిస్థితులు కలిగిన ఏ వయసువారైనా COVID-19 కారణంగా తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.

COVID-19 వ్యాక్సిన్‌లు (ప్రాథమిక మోతాదులు, బూస్టర్‌లు) అలాగే COVID-19 కోసం ఇతర నివారణ చర్యలు తీసుకోవడం ప్రాముఖ్యం. మీరు వృద్ధులు లేదా ఈ జాబితాలో పేర్కొన్న వాటితో సహా, అనేక లేదా తీవ్రమైన ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారైతే ఇంకా అవసరం.  ఈ జాబితాలో COVID-19 వల్ల తీవ్రమైన అనారోగ్యానికి దారితీయగల అన్ని పరిస్థితులు చేర్చలేదు. మీ పరిస్థితి ఇక్కడ లేనట్లయితే, మీ పరిస్థితిని అదుపులో ఉంచుకొని COVID-19 నుంచి మిమ్మల్ని మీరు ఇంకా బాగా కాపాడుకోవడానికి ఏమి చేయాలో తెలుసుకోవడానికి మీ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌తో మాట్లాడండి.

- క్యాన్సర్
- దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి
- దీర్ఘకాలిక కాలేయ వ్యాధి
- దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు
- డిమెన్షియా లేదా ఇతర నాడీ సంబంధిత పరిస్థితులు
- మధుమేహం (టైప్ 1 లేదా 2)
- డౌన్ సిండ్రోమ్
- గుండె పరిస్థితులు
- HIV ఇన్ఫెక్షన్
- రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం (రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉండడం)
- మానసిక ఆరోగ్య పరిస్థితులు
- బరువు ఎక్కువగా ఉండడం, ఊబకాయం
- గర్భధారణ
- సికెల్ సెల్ వ్యాధి లేదా తలసేమియా
- పొగతాగడం, ప్రస్తుతం లేదా అంతకు ముందు
- అవయవాల లేదా రక్త మూల కణాల మార్పిడి
- స్ట్రోక్ లేదా సెరిబ్రోవాస్కులార్ వ్యాధి, ఇది మెదడుకు రక్తప్రసరణను ప్రభావితం చేస్తుంది
- మాదక ద్రవ్యాల ఉపయోగంవల్ల వచ్చే రుగ్మతలు
- క్షయ

### కొత్త/బైవాలెంట్ బూస్టర్ అంటే ఏమిటి?

కొత్త/బైవాలెంట్ COVID-19 బూస్టర్ అనేది ఒక విధమైన వ్యాక్సిన్ ఫార్ములా. ఇది ఒరిజినల్ కరోనా వైరస్ స్ట్రెయిన్‌కు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు ప్రస్తుత కేసుల్లో చాలా వాటికి కారణమవుతున్న కొత్త వేరియంట్‌ల నుండి కూడా రక్షణ అందిస్తుంది. కొత్త బూస్టర్‌లనేవి వైరస్ నుండి అత్యధిక రక్షణ అందించడంతో పాటు కాలక్రమంలో వ్యాక్సిన్ ప్రభావం తగ్గడమనే సమస్యను కూడా పరిష్కరించాలనే ఉద్దేశంతో రూపొందించారు.

### ఒక మాదిరిగా లేదా తీవ్రంగా రోగనిరోధక శక్తి బలహీనంగా ఉండేవాళ్లు ఈ డోసులు పొందడానికి డాక్టర్ నోట్/ప్రిస్క్రిప్షన్ అవసరమా లేదా ఇతర డాక్యుమెంట్లు సమర్పించాలా?

లేదు, వ్యక్తులు వారి స్వీయ గుర్తింపు తెలియజేసి, వ్యాక్సిన్‌లు అందించే ఎక్కడైనా ఈ డోసులన్నీ పొందవచ్చు. దీనివల్ల జవాబులో ఈ పరిస్థితులు ఉన్నవారు ఎలాంటి అదనపు అడ్డంకులు లేకుండా వాటిని పొందగలుగుతారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండేవాళ్లకు వారి ప్రత్యేకమైన వైద్య పరిస్థితి గురించి ఏవైనా ప్రశ్నలు ఉన్నట్లయితే, వారు అదనపు డోసు తీసుకోవచ్చో లేదో అనేదాని గురించి తమ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌తో చర్చించవచ్చు.

### నేను COVID-19 వ్యాక్సిన్ వేయించుకున్నప్పటికీ, ఇతర జాగ్రత్తలు తీసుకోవాలా?

అవును, మీరు వ్యాక్సిన్ వేయించుకున్నప్పటికీ, కొన్ని పబ్లిక్ ఇండోర్ ప్రదేశాల్లో మీరు మాస్క్ ధరించాల్సి రావచ్చు. మరింత సమాచారం కోసం మా మాస్క్‌లు మరియు ఫేస్ కవరింగ్ ల గురించి తరచూ అడిగే ప్రశ్నల పేజీ (ఇంగ్లీషులో) చూడండి. మీరు తరచుగా చేతులు కడుక్కోవాలని, 6 అడుగులు (2 మీటర్లు) దూరంలో ఉండాలని మరియు సమావేశాలకు హాజరు కావడం తగ్గించాలనే కూడా మేము సిఫార్సు చేస్తున్నాము.

COVID-19 వ్యాక్సిన్‌లు బాగా పనిచేస్తాయి, కానీ అవి 100% సమర్థవంతమైనవి కావు. కొంతమంది వ్యాక్సిన్‌లు వేయించుకున్నటికీ వారికి COVID-19 రావొచ్చు. మరింతగా వ్యాప్తి చెందగల వేరియెంట్‌లు పెరగుతుండడంతో, వైరస్ వ్యాప్తిని తగ్గించడానికి ప్రజలందరూ మాస్క్‌లు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.

**మరిన్ని ప్రశ్నలు ఉన్నాయా?** సందర్శించండి: *doh.wa.gov/covidbooster*

Washington State Department of Health

DOH 825-064  December 2022  Telugu

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.